క్లుప్తంగా

సర్వే గడువు పొడిగించాలి

గంభీరావుపేట: ప్రభుత్వం చేపట్టిన సర్వే గడువును పొడిగించాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణగౌడ్ కోరారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్వేలో ఉపాధ్యాయులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. రోజు 20 కుటుంబాల గణన ఇబ్బందికరంగా మారిందన్నారు. ఎన్యూమరేటర్లకు ప్రభుత్వం సహకరించాలని కోరారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

కోనరావుపేట: ఈనెల 19న నిర్వహించనున్న మహాపాదయాత్రకు అన్నిగ్రామాలనుంచి తరలివచ్చి విజయవంతం చేయాలని మాలల ఐక్య వేదిక జిల్లా కమిటీ సభ్యుడు అంగూరి సుధాకర్ కోరారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో 30 లక్షల మాలల సింహగర్జన (హలో మాల చలో హైదరాబాద్) భారీ బహిరంగసభను ఏర్పాటు చేస్తున్నామని, పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షుడు మాదాసు భూమయ్య, ఎడ్ల సుధాకర్, కులేరు బాబు, ఎరవెల్లి ప్రసాద్, బత్తులస్వామి, కులేరు చంద్రయ్య, మాసం జనార్దన్, సకినాల చేతన్, బొల్లం శ్రీనివాస్, మ్యాకలబాబు, తీపిరి నందయ్య, తిక్కల బాబు, ప్రభాకర్, రాములు. గుంటిఅంజయ్య, అన్ని గ్రామాల, మాలలు పాల్గొన్నారు.

సన్మానం



సుమన్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

గంభీరావుపేట: గంభీరావుపేట గీత పారిశ్రామిక సహకార సంఘం-1 నూతన అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఈ పోటీల్లో గడ్డమీది సుమన్‌గౌడ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 120 మంది సభ్యులకుగాను 94 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సుమన్‌గౌడ్‌కు 63ఓట్లు రాగా.. సమీప అభ్యర్థి చేరాల యాదగిరిగౌడ్‌కు 31 ఓట్లు వచ్చాయి. దీంతో 32 ఓట్ల మెజార్టీతో సుమన్ గౌడ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా పాపగారి యాదగిరిగౌడ్, బాలాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్, శంకర్‌గౌడ్‌లు వ్యవహరించారు. సుమన్‌గౌడ్‌ను పలువురు సంఘ సభ్యులు అభినందించారు.

సీపీఎం మహాసభలకు తరలిరండి

బోయినపల్లి: జిల్లాకేంద్రంలో ఈనెల 19న జరిగే సీపీఎం మూడో జిల్లా మహాసభలకు కార్మికులు తరలిరావాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామ కార్మికులను శుక్రవారం కలిసి మాట్లాడారు. అన్నిరంగాల కార్మికులు జిల్లా మహాసభల్లో పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సింగిరెడ్డి శంకర్, ఎర్ర నాగరాజు, అనుముల రవి, ఆవుల రాములు,కదుదుల రవి తదితరులున్నారు.

సారథి చైర్‌పర్సన్ ఎన్నికపై హర్షం

వేములవాడఅర్బన్: దివంగత ప్రజాగాయకుడు గద్దర్ కుమార్తె గుమ్మడి వెన్నెలను రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా నియమించడంతో వేములవాడ కళాకారులు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి, నేరెళ్ల తిరుమలగౌడ్, బొజ్జ కనుకయ్య, బొడ్డు రాములు, దేవయ్య, లక్ష్మీనారాయణ, శంకరయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పాఠశాలలో కుక్కల బెడద



కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో కుక్కల బెడద ఎక్కువైంది. పాఠశాల ఆవరణ, భోజనశాల ఆవరణలో స్వైరవిహారం చేస్తుండడంతో విద్యార్థులు భయపడుతున్నారు. ఇటీవల పలు గ్రామాల్లో దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. వెంటనే కుక్కలబెడద నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

పరామర్శ

ఎల్లారెడ్డిపేట: అనారోగ్యంతో మృతిచెందిన పందిర్ల రాములుగౌడ్ కుటుంబాన్ని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆదివారం పరామర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు ఎలగందుల నరసింహులు తదితరులున్నారు.

కోనరావుపేట: మండలంలోని శివంగాలపల్లికి చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ ఉప్పుల బాల్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.





పల్లెలకు పచ్చనిహారం

ఎల్లారెడ్డిపేట : జిల్లాలోని ప్రధాన రహదారుల వెంట హరితహారంలో భాగంగా ఏడు దఫాల్లో నాటిన మొక్కలు ఏపుగా పెరిగా పచ్చని తోరణాలుగా మారాయి. నిత్యం రహదారుల వెంట వెళ్లే ప్రయాణికులకు ఆహ్లాదం పంచుతున్నాయి. జిల్లావ్యాప్తంగా 13 మండలాల పరిధిలో 52 రహదారులున్నాయి. వీటి వెంట ఇప్పటివరకు 2లక్షల 25వేల మొక్కలు నాటగా, ప్రస్తుతం1,00,569 మొక్కలు 15 ఫీట్లకు పైగా ఎత్తుకు పెరిగాయి. అంతకు తక్కువ ఎత్తులో ఉన్న 93,299 మొక్కలకు రక్షణగా అధికారులు ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. ఇందులో 17,043 మొక్కలు చనిపోగా వాటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటి పెంచుతున్నారు.

ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు

- నీలోజిపల్లిలో ఎమ్మెల్యే సత్యంకు సన్మానం



ఎమ్మెల్యే సత్యంను సన్మానిస్తున్న కూస రవీందర్

బోయినపల్లి: మధ్యమానేరు ప్రాజెక్టు నిర్మాణంలో జిల్లాలోని బోయినపల్లి, వేములవాడ, ఇల్లంతకుంట, తంగళ్లపల్లి మండలాల్లోని 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఈక్రమంలో 12 గ్రామాల పరిధిలో 10,683 మంది పీడీఎఫ్ (ప్రాజెక్టు డిస్‌ప్లేస్డ్ ఫ్యామిలీ) కుటుంబాలను ప్రభుత్వం గతంలో గుర్తించింది. ఇందులో 5,987 మంది నిర్వాసితులు వారికి కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో కొన్నేళ్ల క్రితం ఇళ్లు నిర్మించుకున్నారు. కాగా ఇళ్లు నిర్మించుకోని 4,696 మంది నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేస్తూ ప్రభుత్వం ఈనెల 16న ఉత్తర్వులు జారీచేసింది. ఒక్కో ఇంటికి రూ.5లక్షలు మంజూరు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించిన బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ, చొప్పదండి ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంకు ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు కూస రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఆదివారం సాయంత్రం కూస రవీందర్ ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మండలంలోని నీలోజిపల్లిలో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పటాకులు పేల్చారు. కార్యక్రమంలో మండల యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు వంశీ, అనుముల హరికృష్ణ తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకట్రాజం

వేములవాడఅర్బన్: ఈనెల 20న సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడకు వస్తుండటంతో పట్టణంలో వాహనాలను వేములవాడ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. ఇక్కడ ఎస్సై వెంకట్రాజం తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని మాతృశ్రీ ఆస్పత్రిలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు ఉచితంగా గుండె వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ అనిష్ ఆధ్వర్యంలో సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ వైద్యులు సంతోష్ కుమార్, కర్ణకర్, గుర్రం కిరణ్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గొల్లపల్లిలో 106 మందికి ఉచితంగా బీపీ, షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. షుగర్ ఎక్కువగా ఉన్న 8 మందిని, బీపీ ఎక్కువగా ఉన్న ఆరుగురిని ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేశారు. లయన్ మద్దిలేటి లక్ష్మణ్ వెయ్యి మందికి పరీక్ష చేయడానికి సరిపడా షుగర్ కిట్లను లయన్స్ క్లబ్‌కు అందించారు. లయన్స్ క్లబ్ సెక్రటరీ నాయిని భాస్కర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ పయ్యావుల రామచంద్రం, లయన్స్ క్లబ్ బాధ్యులు బోయిని మహాదేవ్, పాటి దేవయ్య, పెంజర్ల దేవయ్య, పెంజర్ల రవి పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



సిరిసిల్ల ఎడ్యుకేషన్: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట : దుమాలలో చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకలు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ అన్నారు. మండలకేంద్రంతో పాటు చిన్నలింగాపూర్ గ్రామాల్లో పలువురికి మంజూరైన రూ.1.64 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ అత్యవసర సమయంలో సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నేరెళ్ల నరసింగం గౌడ్, జిల్లా నాయకులు లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, మండల నాయకులు సుద్దాల శ్రీనివాస్, బండి పరుశురాం, సుద్దాల కరుణాకర్, చుక్క రాజశేఖర్, ఎండీ హమీద్, సలీం, గణాది కిషన్, మాసిని మధు, గుర్రం రామిరెడ్డి, తిరుపతి, అభి తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల గ్రామంలో ఆదివారం పలువురికి మంజూరైన సీఎమ్మార్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు అంది సతీశ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు పొండల శ్రీనివాస్‌కు రూ.29వేలు, సోమారపు నర్సవ్వకు రూ.60వేలు, ఉల్లి శ్రీనివాస్‌కు రూ.60వేలు, ఉల్లి ఎల్లయ్యకు రూ.40వేలు చెక్కులు అందించారు. కదిరె శ్రీనివాస్‌గౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు అన్నవేని రవి, మొగుళ్ల మధు, గుంటి ఆగయ్య, కానాపురం అంజయ్య, గుర్రం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల్లోనే ధాన్యం



గర్జనపల్లి క్రీడాప్రాంగణంలో ఆరబోసిన ధాన్యం

వీర్నపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు స్థలాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు లేక ఇతర స్థలాలు, రోడ్లపై ధాన్యం ఆరబోస్తున్నారు. ప్రతి గ్రామంలో ధాన్యం ఆరబోసుకునేందుకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని రైతులు కోరుతున్నారు.

నియామకం



విష్ణు ప్రసాద్

వేములవాడఅర్బన్: రాష్ట్ర పద్మశాలీ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌కు చెందిన నాగుల విష్ణుప్రసాద్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజుకుమార్ నియామక పత్రం అందించినట్లు తెలిపారు.



తిరుపతి

ఇల్లంతకుంట: జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా మండలంలోని వెంకట్రావుపల్లికి చెందిన న్యాయవాది కడగండ్ల తిరుపతిని నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాలకు మంగళం

- నిర్వహణకు నిధులు, సిబ్బంది కొరతే కారణం
- నిరుత్సాహ పడుతున్న పాఠశాలల విద్యార్థులు



బోయినపల్లి: మండలకేంద్రాల్లోని శాఖా గ్రంథాలయాల్లో ఈ ఏడాది కూడా వారోత్సవాలను నిర్వహించడం లేదు. జిల్లా కేంద్రంలోని డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీ (డీసీఎల్)లోనే గ్రంథాలయ వా రోత్సవాలు నిర్వహించాలని ఆదేశాలు అందినట్లు అధికారులు చెబుతున్నారు. పలుకారణాలతో గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అలాగే కొనసాగిస్తోందని అంటున్నారు. ఏటా నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారంరోజుల పాటు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తారు. 2019లో కొవిడ్‌తో అనంతరం నిధుల లేమి, సిబ్బంది కొరతతో బ్రాంచి లైబ్రరీల్లో నిర్వహించడం లేదని చెబుతున్నారు. జిల్లాలో 9 లైబ్రరీలకుగాను రెండు పర్మినెంట్ లైబ్రేరియన్ పోస్టులు మాత్రమే ఉన్నాయి. మరో ముగ్గురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. మరో నాలుగు చోట్ల అక్కడిస్వీపర్లే లైబ్రరీలనుచూసుకుంటున్నారు.

వారోత్సవాల్లో వివిధ పోటీలు

నవంబర్ 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, చిత్రలేఖనం, వ్యాసరచన, ముగ్గుల పోటీ, క్విజ్ తదితర పోటీలు నిర్వహించేవారు. గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేసేవారు. చివరి రోజు బహుమతులు అందించేవారు. పోటీల్లో గ్రంథాలయ ఉద్యమం, ప్రాముఖ్యత, చరిత్ర పుస్తకాలు, దినపత్రికలు చదవడం వల్ల కలిగే ప్రయోజనంపై వివరించేవారు.

విద్యార్థుల నిరుత్సాహం

ఏటా వారంరోజుల పాటు జరిగే గ్రంథాలయ వారోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనేవారమని, కొన్నేళ్లుగా వారోత్సవాలు నిర్వహించకపోవడంతో విద్యార్థులు నిరుత్సాహం చెందుతున్నారు.

గతంలో ఉత్సాహంగా



ప్రతీసారి నవంబర్ 14 నుంచి 20 వరకు బోయినపల్లి గ్రంథాలయంలో వారోత్సవాలు నిర్వహించేవారు. ఐదేళ్లుగా వారోత్సవాలు నిర్వహించడం లేదు. గతంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇప్పుడు నిరుత్సాహంగా ఉంది.

-వర్షిత, పదో తరగతి విద్యార్థిని

డీసీఎల్‌లోనే ..



జిల్లా కేంద్రంలోని డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీలో మాత్రమే గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాలనే ఆదేశాలున్నాయి. డీసీఎల్‌లో మాత్ర మే వారోత్సవాలు జరుగుతాయి. సిరిసిల్ల సెంట్రల్ లైబ్రరీలో వారోత్సవా ల సందర్భంగా రోజు కార్యక్రమాలు చేపడుతున్నాం.

-సరిత, జిల్లా గ్రంథాలయాల కార్యదర్శి, సిరిసిల్ల

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	03	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	02	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	03	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	04	336

- వేములవాడ

ఆర్థికసాయం అందజేత

ముస్తాబాద్: చీకోడుకు పొతిరెడ్డి నారాయణ మృతిచెందగా, బాధిత కుటుంబానికి హమాలీ సంఘం సభ్యులు 50 కిలోల బియ్యం, రూ.2వేల నగదును ఆదివారం అందించారు. అలాగే బీజేపీ నాయకుడు రమేశ్‌గౌడ్ 50 కిలోల బియ్యం అందించారు.



గంభీరావుపేట: సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారికి ఆనుకొని ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు చెట్ల కొమ్మల మధ్య కూరుకుపోతున్నాయి. దీంతో వాహనదారులకు సూచికలు సరిగా కనిపించడం లేదు. గంభీరావుపేట మండలం లింగన్నపేట-కొత్తపల్లి గ్రామాల మధ్య సూచిక బోర్డుల వద్ద చెట్ల కొమ్మలను తొలగించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : నరేందర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, గంభీరావుపేట, సెల్‌నంబర్ : 9440818863

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

క్రీడాపోటీలు

సిరిసిల్లకల్చరల్: రాజీవ్‌నగర్ మినీ స్టేడియంలో రూరల్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా గ్రామీణ ప్రజలకు పలు క్రీడాపోటీలు నిర్వహించారు. వాలీబాల్, త్రోబాల్ వంటి ఆటల్లో మహిళలు, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇప్పటివరకు 8,412 జట్లు, 1,00,167 మంది క్రీడాకారులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది 125 ప్రాంతాల నుంచి 80వేల మందికి పైగా క్రీడాకారులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 28 వరకు క్లస్టర్, డివిజనల్, ఫైనల్ దశల్లో జరిగే మ్యాచ్‌లలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు. డిసెంబర్ 28న కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద నిర్వహించే ఫైనల్ ఈవెంట్‌లో వాలీబాల్‌లో గెలిచిన జట్టుకు రూ.5లక్షలు, త్రోబాల్ రూ.5లక్షలు, మొత్తం రూ.కోటి నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు.

హామీలు అమలుచేయాలి



ఇల్లంతకుంట: ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మామిడి హరీశ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్నా ఆరు గ్యారంటీలను అమలుచేయడం లేదన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, వజ్జెపల్లి శ్రీకాంత్, చిమ్మన గట్టు శ్రీనివాస్, ఈదుల మల్లారెడ్డి, సొల్లు రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యానికి వానర బెడద.!



గంభీరావుపేట: ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు వానర బెడద తప్పడం లేదు. గంభీరావుపేట మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి కోతులు గుంపులుగా చేరి ధాన్యాన్ని చిందరవందర చేస్తున్నాయి. కోతులబారినుంచి ధాన్యాన్ని రక్షించుకునేందుకు రైతులు నానా తంటాలు పడతూ కొనుగోలు కేంద్రాల్లోనే ఉండాల్సిన పరిస్థితి.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



కోనరావుపేట: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. పాఠశాల ఆవరణలో ఎలాంటి రక్షణ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్‌తో ఉండటంతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలు కిందకు ఉండటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అక్కడినుంచి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను దూరంగా తరలించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.